

సిద్దిపేట రూరల్ : ఇర్కోడులో ఓటు వేసిన అనంతరం వేలికి సిరా చుక్కను చూపుతున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి దంపతులు, బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట రూరల్ : రాఘవాపూర్‌లో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఎంపీపీ శ్రీదేవీరామచందర్‌రావు



నారాయణరావుపేట : గుర్రాలగొందిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న మంత్రి హరీశ్‌రావు

# ఓటెత్తిన చైతన్యం

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- సిద్దిపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి హరీశ్‌రావు దంపతులు
- సిద్దిపేట రూరల్ పోలింగ్ కేంద్రాల్లో సమయం దాటినా క్యూలైన్

నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 30 : నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటల నుంచి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు క్యూ కట్టారు. సాయంత్రం 5గంటల వరకే సమయం దాటినా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కేంద్రాల్లో బారులు తీరారు. రాఘవాపూర్, తోర్నాల, ఇర్కోడులోని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 6:30 వరకు ఓటు వేసేందుకు క్యూలో ఉన్నారు. రాఘవాపూర్‌లో గుడికందుల మల్లయ్య పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షుడు గ్యార సురేశ్ చొరవతో మల్లయ్యను పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఓటు వేయించారు. రాఘవాపూర్‌లో గ్యార వెంకవ్వ (90) అనారోగ్యంతో బాధపడుతుండగా బూత్ ఇన్‌చార్జి గ్యార బాల్‌రాజ్ సాయంతో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంది. చంద్లాపూర్‌లో జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రాధాకృష్ణశర్మ దంపతులు ఓటుహక్కు వినియోగించుకున్నారు.

## సిద్దిపేటలో 73.03 శాతం పోలింగ్

సిద్దిపేట, నవంబర్ 30 : నియోజకవర్గవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం 5గంటలకు 73.03శాతం పోలింగ్ నమోదైంది. గంటల వారీగా చూస్తే ఉదయం 7 నుంచి 9 వరకు సిద్దిపేటలో 11.31శాతం, 11 వరకు 30.0 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటల వరకు 44.85శాతం, మధ్యాహ్నం 3 వరకు 64.52 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 వరకు 73.03 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో యువకుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను ఏర్పాటు చేశారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లను సిద్దిపేట శివారు పొన్నాలలోని ఇందూరు ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ : సీపీ

సిద్దిపేట అర్బన్, నవంబర్ 30 : జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు సీపీ శ్వేత తెలిపారు. జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ప్రశాంతంగా పోలింగ్ ముగిసేందుకు సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నుంచి ఈవీఎం, వీవీ ప్యాట్లను పట్టణంలోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలకు తరలించి స్ట్రాంగ్‌రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ నెల 3వ తేదీన ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.



నంగునూరు : బారులు తీరిన ఓటర్లు



నంగునూరు : పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరం



నారాయణరావుపేట : గుర్రాలగొందిలో కొత్తగా ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు



సిద్దిపేట రూరల్ : ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న యువకులు



సిద్దిపేట రూరల్ : రాఘవాపూర్‌లో వృద్ధుడిని ఓటు వేసేందుకు తీసుకువస్తున్న యువకులు



సిద్దిపేట కమాన్ : వృద్ధులకు సహకరిస్తున్న పోలీసు సిబ్బంది



చిన్నకోడూరు : ఓటు వేసేందుకు చంద్లాపూర్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు



చిన్నకోడూరు : ఓటు వేసేందుకు అనంతసాగర్‌లో వీల్‌చైర్ వస్తున్న దివ్యాంగుడు, వృద్ధురాలు



చింతమడక గ్రామంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



చింతమడకలో ఓటు వేసేందుకు వస్తున్న మహిళలు



సిద్దిపేట రూరల్ : చింతమడకలో పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలిస్తున్న సీపీ శ్వేత